విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

ఓట్ల లెక్కింపు గదులు సిద్ధం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణకు వీలుగా ఓట్ల లెక్కింపు గదులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారైన పి రాజబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి కృష్ణ విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమిక్ బ్లాక్ ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఏడు శాసనసభ నియోజకవర్గాలు, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల ఎన్నిక లెక్కింపు కార్యక్రమం కృష్ణా విశ్వవిద్యాలయంలో జరగనుంద న్నారు. ఇందుకోసం అవసరమైన ఓట్ల లెక్కింపు హాళ్లను స్ట్రాంగ్ రూములను పరిశీలించి ఎంపిక చేశారు. ఓట్ల లెక్కింపు సిబ్బంది రాజకీయ పార్టీల అభ్యర్థుల ఏజెంట్ల రాకపోకలకు వెలుగా కౌంటింగ్ హాల్ విశాలంగా ఉండాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కోసం వచ్చే వారి వాహనాలను నిలిపే స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జి జ్ఞానమణి, డిఆర్ఓ పెద్ది రోజా, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణి, డిపిఓ నాగేశ్వర్ నాయక్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీనివాస్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చంద్రయ్య, తాసిల్దార్ శ్రీవిద్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్, డిటి శ్యామ్ మండల సర్వే రాజబాబు, వీఆర్వోలు, విశ్వవిద్యాల సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచిన సీఎం జగన్ : పురందేశ్వరి

విశాలాంధ్ర-గన్నవరం : మిచింగ్ రైతులు నష్టపరిహారం ఇవ్వటంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విఫలంచెందారని జాతీయ కిసాన్ మోర్చ్ అధ్యక్షులు రాజుకుమార్ చోహన్ అన్నారు. శనివారం కొత్తపేట రోటరీ ఆడిటోరియమంలో భారతీయ జనతా పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ఎగ్జిక్యూటివ్ సమావేశం జరిగింది. సమావేశానికి రాష్ట్ర రైతు మోర్చ్ అధ్యక్షులు చిగురిపాటి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ రాష్టంలో పంటల బీమాలో లోపాలు ఉండటంవల్ల రైతులు నష్ట వస్తుందని విమర్శించారు. బిజెపి రాష్ట అధ్యక్షులు పురంధేశ్వరి మాట్లాడుతూ రాసాని సర్వ శాసనం చేసి జగన్ ,రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. మోడీ పాలన రైతులు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. రైతులకు విత్తనాలు సకాలంలో అందించా లని అన్నారు. ఈ కార్యక్రమంలో 13 జిల్లాల కిసాన్ మోర్చ నాయకులు పాల్గొన్నారు.

మానవసేవే పరమావధి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : ఆపత్కాలంలో ఆదుకోవడంలో తృప్తి ఉంటుందని దీనికి రాజకీయాలతో పనిలేదని జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకృష్ణ అన్నారు. ఇటీవల ప్రమాదంలో గాయపడిన ముంజులూరుకు చెందిన బసవ పాండురంగ కాలుకు శాస్త్ర చికిత్స అవసరం అవడంతో 50 వేల రూపాయల తో శస్త్ర చికిత్స చేయించడమేకాక, శనివారం అతనిని పరామర్శించి ఖర్చుల నిమిత్తం మరొక 10వేల రూపాయలు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాండురంగ దయనీయ స్థితి తమ దృష్టికి వచ్చిందని, అందువల్ల రాజకీయాలతో పని లేకుండా తగిన సహాయం చేసేమని, అతను కోలుకునే వరకు అండగా ఉంటామని అన్నారు. జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ రాజకీయాల్లో సేవే మార్గంగా బండి రామకృష్ణ పనిచేస్తున్నారని, గడచిన ఐదేళ్లలో 500 కు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షుడు సమీర్, యూత్ అధ్యక్షులు కూనపురెడ్డి ప్రసాద్, పార్టీ నాయకులు కర్రి మహేష్, సాయినశివ, కొక్కు లక్ష్మణ్, ఈవన మణిబాబు, బీరం సుదర్శన్, గణేష్, రామ్ జ్యోతి, సాయి గణేష్, హర్ష, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 87 నూతన పింఛన్లు: ఎంపీడీవో

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలో 9 సచివాలయాల పరిధిలో 87 నూతనంగా పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి శనివారం తన కార్యాలయంలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో ఇప్పుడు వరకు 4,646 పింఛన్ లబ్ధిదారులు ఉండేవారని ప్రస్తుతం నూతనంగా 87 అర్హత ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. భూషణగుళ్ళ సచవాలయ పరిదిలో 13, చినపారుపూడి సచివాలయ పరిదిలో 3, దోసపాడు సచివాలయ పరిదిలో 17, యలమర్రు సచివాలయ పరిదిలో 4, మోపర్రు సచివాలయ పరిదిలో 10, పెదపారుపూడి సచివాలయ పరిదిలో 6,వానపాముల సచివాలయ పరిదిలో 9, వెంట్రప్రగడ:1 సచివాలయ పరిదిలో 16, వెంట్రప్రగడ: 2 సచివాలయ పరిదిలో 9, పింఛన్లు మంజూరై నట్లు ఎంపీడీవో వివరించారు. నూతనంగా మంజూరైన పింఛన్లు 2024 జనవరి 5వ తేదీన పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించనున్నట్లు ఎంపీడీవో వివరించారు.

విద్యార్థులకు స్టడీ మెటిరియల్

విశాలాంధ్ర-గుడివాడ : తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజులలో బండి గోవర్ధన రావు తన తండ్రి బండి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం 250 మంది విద్యార్థులకు ఎస్ఎస్సీ స్టడి మెటిరియల్ అందిచండం అభినందనీయమని మాజీ ఐఎఫ్ఎస్ కాకొల్లు బస్మాకరరావు అన్నారు. శనివారం స్థానిక ఎన్‌జివో హూమ్‌లో జైభీమ్ జిల్లా ఎస్సీ వెల్ఫేర్ సొసైటి అధ్వర్యంలో మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ,ఎస్టీ బాలబాలికలకు ఉచితంగా మనిమం స్టడీ మెటిరియల్‌ను కోడూరి కృష్ణారావు, యు.రారాజలతో కలసి మాజీ ఐఎఫ్ఎస్ బస్మాకరరావుతో కలసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బండి గోవర్ధనరావును ప్రతి ఒక్కరు అదర్శంగా తీసుకుని తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి సభ్యులు సింగవరపు నాగమల్లికార్జునరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరి కుప్ప దగ్ధం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఫైర్ స్టేషన్ పరిధిలోని కోడూరు మండలం నక్కవానిదారి గ్రామంలో అప్పికట్ల నారాయణరావుకు చెందిన 60 సెంట్లులోని వరి కుప్ప దగ్ధం కాగా, 50 వేల రూపాలయ ఆస్తి నష్టం జరిగినట్లు ఫైర్ స్టేషన్ అధికారి పి.ఎస్.వి.వి ప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం పంట పోలం లో ఉన్న వరి కుప్ప దగ్ధం అయినట్లు సమాచారం రాగా, హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకోగా మండలను అదుపు చేసినట్లు అప్పటికే వరి కుప్ప 80 శాతం పైగా దగ్ధం అయ్యిందని తెలిపారు. రైతు నారాయణరావు మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా పంట పోలంలోని వరి కుప్ప గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేస్తున్నారని అన్నారు.

ఒరిజినల్ TC పోయినది

V.S.V.S.L.N.V ప్రసాద్ S/o వీరమాచనేని **లోకేశ్వరరావు,** డోర్ నెం. 1-1 లంకపల్లి గ్రామం, ఘంటసాల మండలం, కృష్ణాజిల్లా. నేను చల్లపల్లి లోని S.R.Y.S.P జూనియర్ కాలేజిలో 1982వ సంవత్సరంలో 10th పూర్తి చేసినాను. కాలేజ్ వారు **ది.18-03-1982**న జారీ చేసిన ఒరిజినల్ TC (ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్) **No 68915.** జిరాక్స్ నిమిత్తం లంకపల్లి నుండి ఘంటసాల వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల పైన ఉన్న అడ్రస్సుకు తెలియజేయగలరు.

V.S.V.S.L.N.V. ప్రసాద్
లంకపల్లి గ్రామం, ఘంటసాల మండలం
8985271649

కదం తొక్కిన అంగన్వాడీలు

మంత్రి జోగి కార్యాలయ ముట్టడి విఫలయత్నం

విశాలాంధ్ర-పెడన: తమ సమస్యల పరిష్కారం కోసం శనివారం అంగన్వాడీలు కదం తొక్కారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా గర్జించారు. ప్రభుత్వం దిగివచ్చి తమ డిమాండ్లను పరిష్కరించే వరకు తమ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాగా తమ ఆందోళనలో భాగంగా పట్టణంలో మంత్రి జోగి రమేష్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వందలాది మంది అంగన్వాడీలు శనివారం ఉదయం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ కు చేరుకున్నారు. అనంతరం బస్టాండ్ సెంటర్ నుండి బ్రహ్మపురం వరకు భారీ నిరసన ప్రదర్శన చేశారు. తరువాత మంత్రి కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. అయితే భారీ ఎత్తున మోహరించిన పోలీసులు మంత్రి కార్యాలయం ఎదుట భారీ కేడ్లు ఏర్పాటు చేసి అంగన్వాడీలు కార్యాలయం లోపలికి ప్రవేశించకుండా అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన అంగన్వాడీలు మంత్రి కార్యాలయం ఎదురుగా రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ధర్నాలో పాల్గొన్న అంగన్వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాను ఉద్దేశించి ప్రసంగించిన సిఐటియు నాయకులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు, ప్రభుత్వం మొండి వైఖరి ఖండిస్తూ జగన్ పై ఘాటైన విమర్శలు చేశారు. మంత్రి జోగి రమేష్ వచ్చి సమాధానం చెప్పే వరకు ధర్నా చేస్తూనే ఉంటామని అంగన్వాడీలు భీష్మించుకుని కూర్చున్నారు. ఈ పరిస్థితుల్లో సిఐ అబీబ్ బాషా మంత్రి కార్యాలయంలోనికి వెళ్లి మంత్రి పిఏ శ్రీనివాస్, పట్టణ వైసిపి అధ్యక్షుడు బందారు మల్లికార్జున రావు లతో మాట్లాడారు. మంత్రి ఊరిలో లేనందున ఆయనకు బదులుగా మీరు వచ్చి సమాధానం చెప్పాలని వారిరువురికి సీఐ సూచించారు. అంతట శ్రీనివాస్,మల్లికార్జునరావు కార్యాలయంలో నుంచి బయటికి వచ్చి ధర్నా చేస్తున్న అంగన్వాడీలతో మాట్లాడారు. ఆందోళన గురించి మంత్రికి తెలియ చేస్తానని చెప్పటంతో వారు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి, శ్రామిక మహిళా సంఘం పి. ధనశ్రీ, మాజేటి శివ శ్రీనివాసరావు, గొడుగు గంగాధర్, పంచల నరసింహారావు, బీవీ శ్రీనివాసరావు, వాస గంగాధరం, పేరిశెట్టి విశ్వనాథం, అంగన్వాడి జిల్లా నాయకురాలు రమాదేవి, ఏ. రజిని రాణి, నాంచారమ్మ విశాలాక్షి, నాంచారమ్మ గీత పద్మావతి, గోపి లక్ష్మి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో సచివాలయం ముట్టడి

విశాలాంధ్ర-కూచిపూడి : అంగన్వాడీ సిబ్బంది 19వ రోజు శనివారం మొవ్వ సచివాలయం-2 ముట్టడించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుంచి నినాదాలు చేస్తూ ప్రదర్శనగా విచ్చేసిన అంగన్వాడి సిబ్బంది సచివాలయు2 కార్యాలయం మెట్లపై బైఠాయించి మధ్యాహ్నం వరకు ముట్టడి చేశారు. అనంతరం దీక్షా శిబిరంలో నిరాహార దీక్ష కొనసాగించారు. సిపిఎం అనుబంధ సంస్థ కృష్ణాజిల్లా కౌలురైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు కూడా పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే లక్ష్యం : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వానపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర ఆటలు పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ షటిల్ బ్యాట్మెంట్ ఆడుతూ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలతో పాటు ఆడుదాం ఆంధ్ర ఆటలు ప్రవేశపెట్టి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం ను ప్రజల హర్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు, ఎంపీడీవో టి సీత మహాలక్ష్మి, తహసిల్దార్ వి నాగభూషణం, గ్రామ సర్పంచ్ పాతూరి రమేష్, వానపాముల పిఏసిఎస్ అధ్యక్షుడు పల్లా అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

జలధీశ్వరస్వామి సేవలో స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐ జి

విశాలాంధ్ర-ఘంటసాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అడిషనల్ ఐజి యం.ఉదయ భాస్కర్ కుటుంబ సమేతముగా మండల కేంద్రమైన ఘంటసాల లో వేంచేసి ఉన్న శ్రీ బాలపార్వతి సమేత శ్రీ జలధీశ్వర స్వామి వారి ని దర్శించి విశేష పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘంటసాల గ్రామంతో వారికి వున్న జ్ఞాపకాలం నెమరు వేసుకుని, దేవాలయ విశిష్టతను కొనియాడారు. ఆయనతోపాటు మొవ్వ సబ్ రిజిస్టర్ యల్. వెంకటేశ్వర్లు , జెడ్పి మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామకృష్ణ , మాజీ సర్పంచ్ అందే జగదీష్లు ఐజి కుటుంబ సభ్యులని దేవాలయ లాంఛనాలతో సత్కరించారు . ఆయనకు స్వామి వారి జ్ఞాపికను అందించి శాలువాతో ఘనంగా సత్కరించండి అందించారు. ముందుగా ఆలయ అర్చకులు చావలి కృష్ణకిషోర్ శర్మ , చావలి దుర్గా దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు.

ఒకేషనల్ విద్యార్థులకు ముగిసిన 'ఆన్.దిజాబ్ ట్రైనింగ్'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు గత నెల 22వ తారీఖున ప్రారంభమైన "ఆన్ ది జాబ్ ట్రైనింగ్" శనివారంతో ముగిసింది. మొవ్వలోనే గల ప్రభుత్వ కార్యాలయంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులను సంబంధిత విభాగపు అధ్యాపకులతో కలిసి ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె. ఏ. వి. ఎస్ .వి. ప్రసాద శాస్త్రి పరిశీలించి అధికారుల ద్వారా విద్యార్థులు పొందిన శిక్షణ వివరాలను సేకరించారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల అకౌంటింగ్ మరియుటాక్సేషన్(ఏ అండ్ టీ) విభాగంలోని 41 మందివిద్యార్థులు ఎండిఓ కార్యాలయం, కోపరేటివ్ సొసైటీ కార్యాలయంలో శిక్షణ పొందారు. అలాగే ఆఫీస్ అసిస్టెంట్ షిప్ (ఓ .ఏ .ఎస్) విభాగంలోని 34 మంది విద్యార్థులు సబ్ ట్రెజరీ కార్యాలయంలో, ఐ సి డి. ఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శిక్షణ పొందారు. ఎం మరియు ఏటి విభాగంలోని 39 మంది విద్యార్థులు జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో సుధా గోల్డ్ కవరింగ్ ఫ్యాక్టరీలో శిక్షణ పొందారు. కృష్ణా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశాలతో నిర్వహించిన ఈ శిక్షణ ఉద్యోగ నైపుణ్యాలకు ఉపయోగపడుతుందని ఈ శిక్షణ పొందిన విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలలో వంద మార్కులు కేటాయించారని ప్రిన్సిపాల్ శాస్త్రి తెలిపారు. ముగింపు రోజు శిక్షణా తరగతులను ప్రిన్సిపాల్ తోపాటు సంబంధిత అధ్యాపకులు కే రంగనాయకులు, బి గౌరమ్మ, ఏ వాసు బాబు, ఎం ఆనందరావు, సిహెచ్ ఆనంద్, ఆర్ విజయభేరీ పాల్గొన్నారు.

నమ్మక ద్రోహి జగన్‌కు గుణపాఠం చెప్పాలి : కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ఆంధ్ర రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి తగిన గుణపాఠం చెప్పి రాష్ట్రాన్ని రాష్ట్ర కాపాడుకుందామంటూ పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ ,జనసేన నాయకులు పంచకర్ల సురెష్ పిలుపునిచ్చారు .తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు 85% అమలు పరచని హామీలు బుక్ ను ఆధారాలతో వున్న పుస్తకం ను శనివారం బంటుమిల్లి టిడిపి కార్యలయం వద్ద టిడిపి ,జనసేన నాయకులు కాగిత కృష్ణ ప్రసాద్ ,,పంచకర్ల సురేష్ విడుదల చెసారు . ఈ సందర్భంగా కాగిత ,పంచకర్ల మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్ర లో భాగంగా నెరవేర్చలేని హామీలన్నీ ప్రజలకు ఇచ్చి మోసపూరిత మాటలు చెప్పి పచ్చి అబద్దాలు చెప్పి అధికారం లోకి వచ్చారన్నారు. జోగిరమేష్ మొన్న మా నాయకుడు చంద్రబాబునాయుడు ,లోకేష్ బాబు ని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడు,అవినీతిమయం చేసి దోచుకున్న డబ్బును ,అలాగే నీవు చేసిన అరాచకాలను రేపు రాబోయే రోజుల్లో ప్రజలకు తెలియపరిచి నిన్ను దోషిగా నిలబెడతామని కాగిత అన్నారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, కృత్తివెన్ను మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసీరావ్, కూనసాని చిన్న, నెక్కంటి భాస్కరరావు, ఎండి నూరు, బొర్రా కాశి, తదితరులు పాల్గొన్నారు.

కోడి కత్తి కేసులో జగన్ సాక్ష్యం చెప్పాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దళితులకి మేనమా అని అంటూనే దళితులపై హత్యలు అత్యాచారాలు దాడులు చేస్తుంటే పట్టించుకోవటం లేదని, దళితులపై నిజంగా ప్రేమ ఉంటే కోడి కత్తి కేసులో కోర్ట్‌కు వచ్చి సాక్ష్యం చేప్పాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని పలువురు దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో కోడి కత్తి కేసును జగన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఒక సదస్సు నిర్వహించారు. మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ జనపల్లి శ్రీనివాస్ అనే యువకుడిని ప్రేరపించి, ప్రాచ్చహించి సానుభూతి ఓట్ల కోసం జగన్ పై డాడీ చేయించింది వైసిపి వారేనన్నారు.కేక్‌లు కట్ చేసుకునే కత్తితో జరిగిన దాడిని కోడి కత్తి కేసుగా ప్రచారం లోకి తెచ్చింది ఆ పార్టీ వారేనన్నారు. కేసు విచారణ 5 సం.లు దాటిన కోడి కత్తి శీనుకు బెయిల్ రాకుండా అడుగడుగున కోర్ట్ లో కూడా అడ్డు పడుతుంది జగన్ ప్రభుత్వం అన్నారు. కోడి కత్తి శీను తల్లి సావిత్రి మాట్లాడుతూ జగన్ని పొడిచాడు అని మా అబ్బాయి మీద కేసు పెట్టారని ఇది అన్యాయమన్నారు. మా అబ్బాయి మీద అన్యాయంగా ఇరికించారని నిజంగా జగన్‌కు దళితులపై ప్రేమ ఉంటే కోర్టులో సాక్ష్యం చెప్పాలన్నారు. ఈ సదస్సు లో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ఫ్రాన్సిస్,మాల మహానాడు నాయకులు గోదా జాన్ పాల్, మాల్ మోహన జిల్లా అధ్యక్షులు ధార అంజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పేరుపోగు వెంకటేశ్వర్లు,కెవిపిఎస్ నాయకులు ఆంధ్ర మాల్యాద్రి, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు పరసా సురేష్, ఎస్ఎన్‌పిఎస్ నాయకులు పేరూరి మురళీకుమార్, సమత సైనిక దళ్ పార్టీ నాయకులు పాలేటి ఉమామహేశ్వరరావు, వి.సి.కె పార్టీ నాయకురాలు జయసుధ, మాల మహానాడు నాయకులు బేతాళ శరత్, పంతగాని రమేష్, బిఎస్‌పి నాయకులు, దళిత మహాసభ నాయకులు పులిమెట్ల కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం : కృష్ణవేణి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- కరోనా మహమ్మరి మరళా విజృంభిస్తున్న తరుణంలో మన చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని కరోనా మహమ్మారిని తరిమికొడదామంటూ బంటుమిల్లి సర్పంచి స్నునం కృష్ణవేణి గ్రామస్థులకు వివరించారు. గ్రామాల పరిశుభ్రతే ప్రజారోగ్యనికి శ్రీరామరక్ష అంటు శనివారం బంటుమిల్లి గ్రామ పంచాయతీ పరిదిలోని కాలనీలు ,ప్రధాన కూడళ్లలో బ్లీచింగ్ ,సున్నం కలిపి వెదజల్లారు. గ్రామస్థులలో ఎవరికైన చిన్నపాటి జ్వరం వచ్చినా అశ్రద్ధ చేయకుండా వెంటనే మీదగ్గరలోని ఆసుపత్రి సిబ్బందిని గాని ,మీ పరిదిలోని వాలెంటర్లను సంప్రదిస్తే వెంటనే వైద్య సదుపాయలను సమకూర్చుతారని ప్రజలకు వివరించారు .ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ స్నునం సతీష్ ,ఇఓపిఆర్డీ కె త్రిపుర సుందరి ,గ్రామ కార్యదర్శిలు దాసరి శ్రీనివాసరావు, బొల్లా వెంకన్న ,పారిశుద్య సిబ్బంది పాల్గోన్నారు.

పదవీ విరమణ ఉద్యోగులకు తుది వీడ్కోలు, సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థలో సుదీర్ఘ కాలం పాటు వివిధ హోదాల్లో ఉత్తమ సేవలు అందించి స్వచ్ఛంద పదవి విరమణ చేసిన ఇరువురు ఉద్యోగులను విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్వర్యంలో శనివారం పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని అసోసియేషన్ హాల్‌లో నిర్వహించారు. నగర పాలక సంస్థ మేనేజర్ బి.శ్రీనివాసరావు ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వీఎంసీలో వివిధ హోదాల్లో సుదీర్ఘ కాలం పాటు ఉత్తమ సేవలు అందిస్తూ అధికారులు, సహోద్యోగుల మన్ననలు పొందిన వీ.లక్ష్మి నారాయణ, సీనియర్ అసిస్టెంట్ (అకౌంట్స్ సెక్షన్), ఏ.ప్రసాదరావు సీనియర్ అసిస్టెంట్ (హెల్త్ సెక్షన్) స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో ఇరువురిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు నగర పాలక సంస్థలో పలు విభాగాల్లో వారు అందించిన సేవల పట్ల తోటి ఉద్యోగులతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ దార రాంబాబు., ప్రెసిడెంట్ ఎస్‌వీఎస్ చలం, జనరల్ సెక్రటరీ టీ.ప్రతాప్‌కుమార్., జాయింట్ సెక్రటరీ, పీవీఎస్.మురళీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్, ఇతర కార్యవర్గ సభ్యులు, సీనియర్ అసిస్టెంట్లు జీ.మాధవి, బీ.సబితా ఉద్యోగులు పాల్గొన్నారు.

సమాజానికి గాంధీ అవసరం ఉంది

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): సమాజంలోని వివిధ వర్గాల మధ్యా అనుమానాలూ, అపార్థాలూ, విద్వేషాలూ పెరిగిపోతున్న ప్రస్తుత కాలంలో ఆధునిక తరానికి గాంధీని సరైన కోణంలో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ శాసనసభాధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవం మూడవ రోజు శనివారం ఆయన ప్రాంగణంలో రాష్ట్ర గాంధీ స్మారకనిధి నిర్వహిస్తున్న స్టాళ్లను ప్రారంభించారు. గాంధీ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదనీ, సామాజిక, ఆర్థిక విప్లవకారుడని ఆయన వివరించారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల రంగంలో ఆయన చేసిన కృషి, ప్రయోగాలు నేటి ప్రపంచీకరణయుగంలో గ్రామాలు ఆర్థిక స్వయంప్రతిపత్తిని నిలుపుకునేందుకు ఎంతో ఉపకరిస్తాయని చెప్పారు. గాంధీ స్మారకనిధి స్థాపించి 75యేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిధి కార్యదర్శి వై. రామచంద్రరావు తెలిపారు. పుస్తక మహోత్సవంలోని గాంధీ స్మారకనిధి స్టాళ్లల్లో బాలలు చరఖా వడకడం నేర్పుతామనీ, గాంధీకి సంబంధించిన వివిధ పుస్తకాలు ఉచితంగా చదువుకొనే అవకాశం కల్పించామనీ సంయుక్త కార్యదర్శి రావి శారద తెలిపారు. స్టాలులో గాంధీకి సంబంధిచిన వస్తువులు, చిత్రాల ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ హైకోర్టు జడ్జి కె.జి.శంకర్, నిధి సభ్యురాలు జి.రశ్మి, పుస్తకమహోత్సవ సంఘం అధ్యక్షులు మనోహర్ నాయుడు, ఎమెస్కో విజయకుమార్, బెల్లపు బాబ్జీ, కృపాకరరావు, గోళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధ స్థూపం దర్శించడం మహాభాగ్యం : ఎమ్మెల్సీ వెంకన్న

విశాలాంధ్ర-ఘంటసాల: బౌద్ధ స్తూపం దర్శించడం మహాభాగ్యమని ప్రజా గాయకుడు, కవి, తెలంగాణ శాసనమండలి సభ్యుడు గోరేటి వెంకన్న సంతోషం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రమైన ఘంటసాలలో వేంచేసి ఉన్న బౌద్ధ మ్యూజియమును మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్తో కలిసి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ బుద్ధ భగవాన్ పవిత్ర హస్తికలతో నిర్మించిన బౌద్ధ స్తూపం దర్శించడం మహా భాగ్యమని, బౌద్ధ మ్యూజియం లోని అన్ని చారిత్రక శిల్పాలు , వాటి పూర్వ చరిత్ర తెలుసుకొని, ఇది ఒకనాటి పురం ఈ ఘంటసాల అని కొనియాడారు. అనంతరం భోధి వృక్షము క్రింద కూర్చొని ఈ ప్రాంత విశేషాలు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ను, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ ను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మాజీ ఉపసభాపతి బుద్ధప్రసాద్ శాలువాతో ఆయన్ను సత్కరించి " ఘంటసాల గ్రామ పురాతన చిహ్నాలు " చిత్రపటం అందించారు. కృష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ (రాజా), మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు బండి పరాత్పరరావు , మ్యూజియం సిబ్బంది గణేష్ తదితరులు పాల్గొన్నారు .

సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర-మోపిదేవి : శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ప్రజా గాయకులు, శాసనమండలి సభ్యులు గోరేటి వెంకన్న దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన వెంకన్నకు ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో ఆలయ పండితులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ స్వామి వారిని వెంకన్న దర్శించుకొనగా, ఆలయ పండితులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకన్నను ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం, రాష్ట్ర పార్టీ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావు, మోటుపల్లి పండు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

మద్యం షాపులు నియంత్రించలేరా ..?

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : రాష్ట్రంలో మద్యం షాపులను నియంత్రిస్తానని దశలవారీగా ఎత్తివేస్తానని మహిళలకు మాట ఇచ్చి మాట తప్పిన ముఖ్యమంత్రిని మద్యం షాపులను నియంత్రించలేరా...? జగన్మోహన్ రెడ్డి అంటూ ప్రశ్నించిన ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ. ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పైపుల రోడ్డు వద్ద క్రాస్ రోడ్ వైన్ షాప్ ఎదురుగా జరిగిన ధర్నాలో పంచదార్ల దుర్గాంబ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా తాను అధికారంలోకి వస్తే అంచలంచలుగా మద్యపాన నిషేధం అమలు చేస్తానని రాష్ట్ర ప్రజానీకానికి మహిళలకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చినా, అమలు చేయలేదన్నారు. 2024 ఎన్నికలు లోపుకూడా నిషేధించకపోవడం మాట తప్పటమేనన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి బ్రాండ్ బ్రాందీ, విస్కీల షాపులను విపరీతంగా పెంచి, గ్రామీణ ప్రాంతాలలో సైతం బెల్టు షాపులను అధికార పార్టీ నేతలు కనుసనల్లో నడుపుతూ వేల కోట్ల రూపాయలు అర్జిస్తున్నారని దుయ్యబట్టారు. తాడేపల్లి ప్యాలస్ కు తరలిస్తున్నారని ఆమె తీవ్రంగా విమర్శించారు. నాసిరకం బ్రాండ్ లతో ప్రజల ఆరోగ్యంతో దెబ్బతిని, కుటుంబాలు ఆర్థికపరమైన ఇబ్బందుల్లోకి నెట్టి వేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఇచ్చిన మధ్య నిషేధ హామీలను నెరవేర్చక పోతే 2024 ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నగర అధ్యక్షులు ఓర్సు భారతి, నగర నాయకులు తమ్మిన దుర్గ, డి సీతారావమ్మ, డి.రమణమ్మ, దర్శనం పుష్పవతి, బంక ఝాన్సి లక్ష్మి, మేకా పార్వతి, డివిజన్ నాయకులు కె వి నిర్మల దేవి, కన్నమ్మ, రాజ్య లక్ష్మి, ఎస్ కె నన్నే బాయి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

చెత్తను డస్ట్‌బిన్స్‌లోనే పడేయండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో ప్రతి రోజూ ఉత్పత్తి అవుతున్న చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్‌బిన్స్‌లోనే వేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నగర ప్రజలు, వ్యాపారులను శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఆర్‌టీఎస్ రోడ్, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం రోడ్‌లోని ఫుడ్ కోర్ట్‌లో వ్యాపారస్తులు వారి బండ్ల నుంచి వచ్చే చెత్తను రోడ్లపై పడవేయకుండా దగ్గర్లోని నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్స్‌లోనే పడవేయాలని తెలిపారు. రోడ్డుపైన కాని కాలువల్లో కాని చెత్తను పారవేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా బండిని సీజ్ చేస్తామని హెచ్చరించారు.

విజయవాడ ధర్నా చౌక్‌లో అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరసన దీక్షలు శనివారం 19వ రోజుకు చేరాయి. దీక్షకు మద్దతుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ దీక్షా శిబిరంలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

హోంవర్క్ చేయలేదని విద్యార్థిని చితకబాదిన టీచర్

- శ్రీ చైతన్య స్కూల్‌లో ఘటన
- పోలీసులను ఆశ్రయించిన తల్లిదండ్రులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): హోంవర్క్ చేయలేదని 9వ తరగతి విద్యార్థిని టీచర్ చితకబాదాడు. ఈ ఘటన శనివారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కరెన్సీనగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో నగరానికి చెందిన విద్యార్థి 9వ తరగతి చదువుతున్నాడు. ఇచ్చిన హోంవర్క్ రాయకుండా స్కూల్ వెళ్లాడు. దీంతో ఆగ్రహానికి గురైన టీచర్ విద్యార్థిని విచక్షణారహితంగా దాడి చేశాడు. కర్ర, బెల్టుతో కాళ్ల పై దాడి చేశాడు. అంతేకాకుండా కాలుతో తన్నడంతో విద్యార్థి కాలుకి బలమైన గాయం అయింది. విద్యార్థి తల్లిదండ్రులు స్కూల్ వద్ద ఆందోళనకు దిగారు. క్రమ శిక్షణలో పెట్టాల్సిన టీచర్లు రౌడీల ప్రవర్తించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పటమట పోలీసులు ఫిర్యాదు ఇచ్చారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆయుర్వేద డిస్పెన్సరీలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఆయుర్వేద డిస్పెన్సరీలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. శనివారం డాక్టర్ నోరి రామశాస్త్రి ఆయుర్వేద కళాశాల అనుబంధ డాక్టర్ ఆచంట లక్ష్మీపతి ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి ఆధ్వర్యంలో విజయవాడ కొత్తపేటలోని మున్సిపల్ ఆయుర్వేద డిస్పెన్సరీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 205 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కోవి శ్రీహరి, వి.రాణి, బి.రత్నమాణిక్యం, ఎనిమిది మంది పీజీ స్కాలర్స్ పాల్గొని వైద్య సేవలు అందించారు.

బీఆర్‌టీయస్ వాకర్స్ క్లబ్‌కు బెస్ట్ సర్వీస్ అవార్డ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బీఆర్‌టీయస్ వాకర్స్ క్లబ్‌కు బెస్ట్ సర్వీస్ అవార్డ్ దక్కింది. శనివారం జిల్లా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవార్డు ప్రదానం జరిగాయి. క్లబ్ గవర్నర్ డీవీఎస్ రామలింగరాజు చేతుల మీదుగా బీఆర్‌టీయస్ వాకర్స్ క్లబ్‌కు బెస్ట్ సర్వీస్ అవార్డ్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం ఏడుకొండలు, కార్యదర్శి కొండాయగుంట రాము, కోశాధికారి డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్, రాజారావు, సీతారామయ్య, పీ.సాయి, పోతుల విల్సన్‌రాజు, పసుపులేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు తగ్గుముఖం

- గత ఏడాదితో పోలిస్తే 19 శాతం తగ్గిన రిపోర్టెడ్ కేసులు
- విచారణ దశలో ఉన్న కేసుల్లోనూ 16 శాతం తగ్గుదల
- ఎన్టీఆర్ జిల్లా వార్షిక నేర సమీక్షలో సీపీ కాంతి రాణా టాటా

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఈ ఏడాది నేరాలు తగ్గుముఖం పట్టాయని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో వార్షిక నేర సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది 15,329 కేసులతో పోలిస్తే ఈ ఏడాది 12,380 కేసులు నమోదయ్యాయన్నారు. విచారణలో ఉన్న కేసులు 16శాతం తగ్గిందన్నారు. గణనీయంగా చోరీ కేసులు తగ్గయన్నారు. గత ఏడాది 42 హత్యలు జరిగితే ఈ ఏడాది 32 హత్యలు జరిగాయన్నారు. రౌడీ షీటర్ల కానీ, నేర వృత్తి కలిగిన వ్యక్తులు ఏలాంటి హత్య కేసుల్లో పాల్గొనలేదన్నారు. భౌతిక దాడులు కూడా 34శాతం తగ్గిందన్నారు. 1312 రోడ్డు ప్రమాదాలు జరగగా, అందులో 325 మరణించారన్నారు. మహిళలపై జరిగిన నేరాలు 16శాతం తగ్గిందన్నారు. గత ఏడాది 159 సైబర్ క్రైమ్ కేసుల నమోదు కాగా, ఈ ఏడాది 156 కేసులు నమోదయ్యాయన్నారు. మహిళాలపై జరిగి నేరాలకు కఠిన శిక్షలు పడ్డాయన్నారు. 271 గంజాయి కేసుల్లో 697 మందిని అరెస్టు చేశామన్నారు. 1400 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. డ్రంగ్ అండ్ డ్రైవ్ కేసుల్లో 1974 మందిని అరెస్టు చేశామన్నారు. వారిలో 389 మందికి జైలు శిక్ష పడిందన్నారు.నగంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే 79 మందిపై కొత్తగా షీట్ తెరవడం జరిగిందన్నారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి సేవించే వారికి మార్పు కోసం కౌన్సిలింగ్ అండ్ సపోర్ట్ సెంటర్, స్పెషల్ మొబైల్ టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పలు కీలకమైన కేసులు చేధించామన్నారు. చాట్ బాట్ ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను గుర్తించి బాధితులకు అందజేశామన్నారు. పోలీస్ గ్రీవియల్స్ సెల్, స్పందన, డయల్ యువర్ సీపీ, దిశ యాప్‌ల ద్వారా ప్రజలకు సేవలందించామన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో 2030 సీసీ కెమెరాలు ఉన్నాయని, వాడుకల్లో ఉన్న 650 సీసీ కెమెరాలకు మెమరీ కార్డులను వేయించడం జరిగిందన్నారు. నగరంలోని సెక్షన్ 144 అమలు ఉందని, నూతన సంవత్సరం వేడుకల్లో నిబంధనలు మేరకు జరుపుకోవాలన్నారు. 31వతేదీ రాత్రి నుంచి నగరంలోని ఫ్లైవోవర్‌ను మూసివేస్తామన్నారు. ఈ నూతన సంవత్సరం తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో జరుపుకోవాలన్నారు. ఈ కోవిడ్ కేసులు పెరుగుతున్న కారణంగా కొవిడ్ నిబంధనలు పాటించాలన్నారు.ఈ సమావేశంలో డీసీపీ విశాల్‌గున్ని, అజిత వేజెండ్ల, ట్రాఫిక్ డీసీపీ చక్రవర్తి, క్రైమ్ ఏసీపీ స్రవంతి రాయ్, ఏసీడీపీలు, ఏసీపీలు, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర-ఏకొండూరు : మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఎన్టీఆర్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ సామాజిక తనిఖీల్లో భాగంగా ఏ కొండూరు మండలంలో మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా వినతి పత్రాన్ని అందేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి మేకల దేవిడ్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని రకాల బెనిఫిట్స్ ను ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల మీద రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం చేయాలని చట్టం చేయాలని ఎన్టీఆర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని వ్యవసాయ పనులు లేని గ్రామాలలో ఉపాధి హామీ పనులు వెంటనే చేపట్టాలని అలాగే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాలో గంపలగూడెం తిరువూరు కాకుండా జిల్లాలో మిగిలిన అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి కరువు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని కోరారు. సీపీఐ తిరువూరు నియోజకవర్గ పార్టీ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పని దినాలు కల్పించి కనీసం సగటున రోజుకి 600 రూపాయలు కూలి ఇవ్వాలని జాబ్ కార్డు లేకుండా ఉన్న కూలీలకు. కూడా పని కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డి చిన్న బి రాము జి జోషి బాబు పంబి మోహన్ రావు ఎం మోషే తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులు సీసీఐ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-నందిగామ రూరల్: నందిగామ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులు పండించిన ప్రత్తి పంట నాణ్యతను బట్టి కొనుగోలు చేయడం జరుగుతుందని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్రకటించిందని నందిగామ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఎండీ మస్తాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా గుడ్డి పత్తి, తడిచిన పత్తి, పుచ్చుపత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేయబడదని అటువంటి పత్తి తీసుకొచ్చిన రైతులు నుండి కొనుగోలు చేయడం జరగదని పేర్కొన్నారు. సీసీఐ నిబంధనల ప్రకారం ఉన్న ప్రతిని మార్కెట్ యార్డుకు తీసుకురావాలని కోరారు. మార్కెట్ సిబ్బందికి సహకరించాలని నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ తరుపున ఆయన విజ్ఞప్తి చేశారు.

2023లో అభివృద్ధి పథంలో వీఎంసీ

నగర మేయర్, నగర పాలక సంస్థ కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ 2023వ సంవత్సరంలో పలు రంగాల్లో అభివృద్ధి పదంలో పయనించటంతో పాటు పలు ఈవెంట్లులో అంతర్జాతీయ గుర్తింపు పొందినట్లు నగర మేయర్ భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో శనివారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడారు. గడిచిన ఏడాది కాలంలో పలు రంగాలు, విభాగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించటంతో పాటు పలు అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. నగర పాలక సంస్థ, ప్రభుత్వ నిదులతో నగరంలో రోడ్లు, కొండ ప్రాంతాల అభివృద్ధి పనులు, మౌళిక సౌకర్యాలు కల్పన, మంచినీరు, పారిశుధ్య నిర్వాహణ, పలు విభాగాలు ఆఫీసు కార్యాలయాలు, ఆసుపత్రులు, కళ్యాణ మండపాలు నిర్మాణాలు, పార్కులు నిర్మాణాలు, పునరుద్దరణ, ఆదునీకరించటంతో పాటు మరిన్ని పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రజల సహకారంతో అధికారులు, సిబ్బంది కృషితో సంక్షేమం, అభివృద్ధితో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.

ఇంజనీరింగ్ విభాగంలో

వీఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రోడ్లు, డ్రెయినేజీలు, కార్యాలయాల నిర్మాణాలు, పార్కుల అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు. పశ్చిమ నియోజక వర్గంలో రూ.1140.72 లక్షలతో 11.70 కిలో మీటర్లు రోడ్డు నిర్మాణంతొ పాటు రూ.725లక్షలతో 9.34 కిలో మీటర్లు పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. సెంట్రల్‌లో రూ.1501.35లక్షలతో 17.25 కిలో మీటర్లు మేర రోడ్లు నిర్మాణం పూర్తికాగా, తూర్పులో రూ.1344.13లక్షలతో 50 కిలో మీటర్లు మేర తారు, సిమెంట్ రోడ్లు నిర్మాణం పూర్తి చేయటం జరిగిందన్నారు. నగరంలోని కొండ ప్రాంతాల్లో మెట్లు, ర్యాంపులు, లాండింగ్స్, డ్రెయిన్లుకు రూ.981 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. నీటి సరఫరా, ఆఫీసు కార్యాలయాలు నిర్మాణాలు-నగరంలో నీటి సరఫరా పైప్‌లైన్లు ఏర్పాటు, మరమ్మతులుకు రూజ4371.33లక్షలతో పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో రూ.1113.34లక్షలతో శానిటేషన్ కార్యాలయాలు, పాషింగ్ కాంప్లెక్సులు, వెండింగ్ ఫ్లాట్ ఫారాలు, సచివాలయాలు, కమ్యూనిటీ హాల్స్, జిమ్‌లు, ప్రధాన కార్యాలయంలో జీ+1 క్యాంటీన్ నిర్మాణం జరుగుతున్నాయని, మరో రూ.5.88 కోట్లుతో వీఎంసీ ప్రధాన కార్యాలయంలో 3 అందస్తుల భవనం నిర్మాణం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు రూ.600లక్షలతో సితార జంక్షన్‌లో ఇండోర్ స్టేడియం నిర్మాణం, ఎల్‌బీఎస్ నగర్‌లో కాపు కళ్యాణ మండపం రూ.100 లక్షలతో బీసీ వెల్ఫేర్ నిదులతో చేపట్టినట్లు తెలిపారు. రూ.237లక్షల 14వ ఆర్థిక సంఘం నిదులు, రూ.88లక్షల వీఎంసీ నిదులతో పాయకాపురం చెరువు పార్కు అభివృద్ధి, ప్రహరీగోడ నిర్మిస్తున్నట్లు తెలిపారు. 19వ డివిజన్‌లో 100 లక్షలతో ఉర్దూఘర్ కమ్ షాదీఖాన్ భవనం నిర్మాణం, రూ.14.93కోట్లుతో రామలింగేశ్వర నగర్ జీవెజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఆధునీకరణ, రూ.3209.99లక్షలతో మనబడి-నాడు నేడు కింద పాత శాలలు ఆదునీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వంలో వచ్చిన 375 పనులకు రూ.4860.66 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అమృత పతకం కింద అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ లైన్లు విస్తరణ, సంపుల నిర్మాణం, డ్రెయినేజీ పంపింగ్ స్టేషన్లు నిర్మాణం, నీటి సరఫరా అభివృద్ధికి రూ.1550 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సోలార్, స్ట్రీట్ లైటింగ్‌కు రూ.512.34లక్షలతో ఏర్పాటు చేస్తున్నామని, రూ.129.70లక్షలతో మెకానికల్ ఎస్కలేటర్ స్ట్రీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగరంలోని వివిధ పార్కుల అభివృద్ధికి రూ.2028లక్షలతో చేపట్టినట్లు చెప్పారు. నగరాభివృద్ధికి అవసరమైన వివిధ రకాల వాహనాల కొనుగోలుకు రూ.838.66 లక్షల వీఎంసీ సాదారణ నిదులు, 15వ ఆర్థిక సంఘం నిదులు వెచ్చించినట్లు తెలిపారు. నగరంలో పచ్చదనం పెంపుకు ఉద్యాన వనాలు ఏర్పాటు, పారిశుధ్యం మెరుగుకు పలు సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన అన్ని రకాల పన్నులు సకాలంలో చెల్లించేందుకు చర్యలు తీసుకోవటంతో పాటు టౌన్ ప్లానింగ్ విగాం నుంచి ఆదాయం సమకూరుస్తున్నట్లు తెలిపారు. ఎయిర్ పోర్టు కారిడార్ నిర్మాణం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కింద పలు సంక్షేమ పథకాలు అమలు చేయటంతో పాటు 21 కారుణ్య నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఏడాది ఎస్టేట్ విగాం ద్వారా రూ.44,26,240లక్షలు ఆధాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజారెడ్డి పాల్గొన్నారు.

గిరిజనులకు సాగుభూమి పట్టాల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అటవీ హక్కుల చట్ట నిబంధనల మేరకు ఎనిమిది మంది గిరిజనులకు 11.44 ఎకరాలకు పట్టాలు మంజూరు చేసేందుకు రికగ్నిజేషన్ ఆఫ్ ఫారెస్టు రైట్స్ చట్టం జిల్లా స్థాయి కమిటీ ఆమోదించినట్లు ఆ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేట గ్రామానికి చెందిన ఎనిమిది మంది గిరిజన లబ్ధిదారులు సాగు చేసుకుంటున్న భూముల అప్పీలును శనివారం రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్(ఆర్ఓఎఫ్ఆర్)పై కలెక్టర్ నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ, గిరిజన సంక్షేమ, అటవీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేట గ్రామానికి చెందిన 8 మంది లంబాడా తెగ గిరిజనులు గత 20 సంవత్సరాలుగా 11.44 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసుకుంటున్న మామిడి తోటలకు ఆర్ఓఎఫ్ఆర్ కింద పట్టాలు మంజూరు చేయాలని అప్పీల్ చేసుకోవడం జరిగిందన్నారు. దీనిపై గిరిజన సంక్షేమ, ఉద్యాన, రెవెన్యూ, అటవీ శాఖలకు చెందిన సబ్ డివిజనల్ లెవల్ కమిటీ ఆర్ఓఎఫ్ఆర్ చట్ట ప్రకారం మార్గదర్శకాలను పరిశీలించి లబ్దిదారులకు భూ హక్కు పత్రాలను మంజూరు చేయాలని ఆమోదం తెలిపిందన్నారు. లబ్దిదారులైన దారావత్ రాణికి 1.73 ఎకరాలు, బారోతు లక్ష్మికి 0.61 ఎకరాలు, బారోతు కృష్ణకు 0.02 ఎకరాలు, అజ్మీరా జమ్మాకు 1.90 ఎకరాలు, బారోతు శ్రీనుకు 2.01 ఎకరాలు, బారోతు టీకు 1.66 ఎకరాలు, బారోతు శ్రీరాములుకు 0.33 ఎకరాలు, అజ్మీరా గల్లుకు 2.88 ఎకరాలు సాగు చేసుకుంటున్నారన్నారు. ఈ భూములను క్షేత్రస్థాయిలో రెవెన్యూ, ఉద్యాన, అటవీ శాఖల అధికారులు అందించిన నివేదిక ప్రకారం మార్గదర్శకాలను పరిశీలించి జిల్లా స్థాయి కమిటీ లబ్దిదారులకు ఆర్ఓఎఫ్ఆర్ కింద పట్టాలు మంజూరు చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్‌వో ఎస్‌వీ.నాగేశ్వరరావు, గిరిజన సంక్షేమ అధికారి యం.రుక్మాంగదయ్య, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జే.నరసింహారావు పాల్గొన్నారు.

ప్రకటనల మాయను అర్థం చేసుకోవాలి

రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. కె. హేమచంద్రారెడ్డి

విజయవాడ-విశాలాంధ్ర(చిట్టినగర్): డిజిటల్ మీడియా సామాన్య మానరాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. కె. హేమచంద్రారెడ్డివుల నిత్యజీవితంలో కీలకపాత్ర పోషిస్తున్న ఈ రోజుల్లో వినియోగదారులు ప్రకటనలలోని అంతరాలను, మన మనసులపై వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. కె. హేమచంద్రారెడ్డి చెప్పారు. 34వ విజయవాడ పుస్తక మహోత్సవం మూడవరోజు శనివారం కేతు విశ్వనాథరెడ్డి సాహిత్య వేదికపై డా. వేంపల్లె షరీఫ్ పరిశోధనాగ్రంథం "టీవీ ప్రకటనలు - భాషా సంస్కృతుల పరిశీలన" పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఉత్పత్తికీ వందలాది ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో ఉత్పత్తుల నాణ్యత కన్నా వినియోగదారుల భావోద్వేగాలను ప్రభావితం చేయడం ఉత్పత్తిదారులకు తప్పనిసరి అవుతోందని ఆయన చెప్పారు. అయితే ఈ క్రమంలో ప్రకటనలపై ఉన్న దృష్టి వస్తువు నాణ్యతపైన లేకపోవడం, వినియోగదారులకు అవసరం లేని వస్తువులను కూడా అత్యవసరాలు భావించడం జరుగుతోందన్నారు. వినియోగదారులు తమ కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించేందుకు షరీఫ్ రచన ఉపయోగపడుతుందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార భాషాసంఘం అధ్యక్షులు పి. విజయబాబు మాట్లాడుతూ షరీఫ్ డాక్టరేటు పొందడం కోసం కాకుండా ఒక సామాజిక బాధ్యతతో పరిశోధన చేశారని అభినందించారు. మన జీవితాలపై వాణిజ్య ప్రకటనల మానసిక ప్రభావాన్ని అర్థం చేసుకోవడాని ఈ పుస్తకం ఉపయోగపడుతుందన్నారు. ప్రముఖ కవి అనిల్ డానీ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య మానవులను ప్రతి రోజూ ప్రభావితం చేసే అంశంపై పరిశోధన చేసిన షరీఫ్‌ను అభినందించారు. సాహిత్య విమర్శకులు నందూరి రాజగోపాల్ పుస్తకాన్ని పరిచయం చేస్తూ మనకు తెలియకుండానే మనం ప్రతి రోజూ ప్రకటనల ఆకర్షణల వలయంలో ఎలా చిక్కుకుపోతున్నామో షరీఫ్ తన పుస్తకంలో వివరించారని చెప్పారు. మన జీవితంలో ఎంతో అవసరమైన ఎరుకను కల్పించేందుకు ఈ పుస్తకం ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధ్యక్షురాలు జి అనిత సభలో పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 239/2013

మద్ది ఆదిలక్ష్మి వగైరాలు - వాదులు
V/s
మద్ది హనుమంతరావు (లేటు) వగైరాలు - ప్రతివాదులు

నోటీసు

R11 :
చెన్న వెంకటలక్ష్మి సుష్మ, భర్త సునీల్, రోడ్డు మెట్రో ప్రక్కన సీతారాంపురం (పోస్టు) విజయవాడ

పై నెంబరు గల దావాలో నీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ జారీ కాబడి యుండలేదు. కాన శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయునది ఏమనగా తేది : 12-01-2024 ఉదయం 10.30 గంలకు పైన తెలిపిన కోర్టులో మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై అక్షేపణలు తెలుపుకోవాలి. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 12-01-2024

చుండూరి వెంకట్రావు, మోరుబోయిన కోటయ్య, పసుపులేని గోపాలరావు, పేర్ల మల్లిఖార్జునరావు
అడ్వకేట్స్, జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు, ప్రకాశం జిల్లా
ఒంగోలు : 30-12-2023 సెల్ : 94405 10269

CHANGE OF NAME

I, **ZAARA KULSUM**, (Old Name), D/o **MOHAMMAD IBRAHIM**, R/o. Door No. 13-639/1, Second Floor, Tulasinagar, Kanuru, Vijayawada, Krishna District, Andhra Pradesh, have changed my name from **ZAARA KULSUM** (Old Name) to **MOHAMMAD ZAARA KULSUM** (New Name). Hereafter my name is known as **MOHAMMAD ZAARA KULSUM** (New Name).

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది

ఎన్.టి.ఆర్.జిల్లా, మైలవరం మండలం, వెల్వడం గ్రామ శివారు లక్కిరెడ్డి పాపులమ్మ కాలనీ నివాసి బెల్లపు రామయ్య గారి కుమారుడు వెంకటేశ్వరరావుకు చెందిన ఇండియన్ పాస్‌పోర్ట్ నెం. A 3954417 ఒరిజినల్, ఇల్లు మారుతుండగా ఈ నెల 15వ తేదీన ఎక్కడో జారిపోయినది. కావున బెల్లపు వెంకటేశ్వరరావు ఒరిజినల్ పాస్‌పోర్టు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు.

బెల్లపు వెంకటేశ్వరరావు
తండ్రి రామయ్య, ఎల్.పి.కాలనీ, వెల్వడం,
మైలవరం మండలం,
ఎన్.టి.ఆర్.జిల్లా-521230.
సెల్ : 9701357679

ప్రకటన

నా క్లయింటు విజయవాడ, కృష్ణలంక, గంగానమ్మ గుడి వీధి, డోర్ నెం.41-23/5-44 కాపురస్తులు బాలబోమ్మ శ్రీనివాస్ గారి భార్య శ్రీమతి లక్ష్మి జానకి గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.. విజయవాడ, పాయకాపురం, సుందరయ్య నగర్, డోర్ నెం.77-159-6ఎ కాపురస్తురాలు పైడిపల్లి దేవ సహాయము గారి భార్య మర్తబేని మరియమ్మ గారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు క్రయము పొందుటకు ఏర్పాటు చేసుకొని కొంత సొమ్ము బయానాగా చెల్లించి విక్రయ ఖరారు అగ్రిమెంట్ పొందియున్నారు. కావున షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు గానీ, క్లయిములు గానీ, బాగలబ్ధ తగాయిదాలు గానీ, కోర్టు జప్తులు గానీ మరి ఏ విధమైన లావాదేవీలు ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ లగాయితు 7 రోజులలోగా తగిన ఆధారములతో లిఖిత పూర్వకముగా రిజిస్టర్ పోస్టు ద్వారా ఈ క్రింది అడ్రస్సుకు పంపగలరు. గడువు లోపు ఏ విధమైన అభ్యంతరములు రానియెడల షెడ్యూలు ఆస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి నా క్లయింటు పేరున రిజిస్టరు పొందగలరు. గడువు తరువాత వచ్చు అభ్యంతరములు నా క్లయింటును గానీ షెడ్యూలు ఆస్తిని గానీ బైండు చేయజాలవు. షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ టౌన్, పాయకాపురం, సుందరయ్యనగర్ నందు గల ఆస్తికి ఆర్.యస్. నెం. 42, 43 (పి), 47 (పి) ర్లు దాఖలా ప్లాటు నెం.682, పాత అసెస్మెంటు నెం. 44077/21 న్యూ అసెస్మెంటు నెం. 167906, ప్రస్తుత అసెస్మెంటు నెం. 1073079040, సమీప డోరు నెం.77-159-6.ఎర్లు దాఖలా చ.గ 72.0లు స్థలము, అందలి రేకుల ఇల్లుతో సహా గల స్థిరాస్తి హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.681రు దాఖలా ఆస్తి, పడమర: ప్లాటు నెం.683రు దాఖలా ఆస్తి, ఉత్తరం: ఫ్లడ్ బండ్. ఈ నాలుగుహద్దుల మధ్య చ.గ 72.0లు లేక చ.మీ 60.20ర్లు స్థిరాస్తి నివేశన స్థలమును, యిందలి రేకుల యిల్లున్నూ, సదరు ఇంటికి అమర్చిన యావద్విశిష్ట కలప వగైరా సామానులతో సహా.

బి.ఎస్.వి. శ్రీనివాసరావు, అడ్వకేట్
తాలుకా బస్టాండ్ ఎదురుగా, గాంధీనగర్,
విజయవాడ-3. సెల్: 9849274618

ఎంజే నాయుడు హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: ప్రముఖ ఎంజే నాయుడు హాస్పిటల్ వైద్యులు పార్శ్వగుణి సమస్యతో బాధపడుతున్న మహిళకు శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. అత్యాధునిక వైద్యం సహాయంతో మహిళకు పార్శ్వగుణి ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశామని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ ఎం జె నాయుడు పేర్కొన్నారు. సూర్యారావుపేటలోని ఎం జె నాయుడు హాస్పటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్జరీకి సంబంధించిన వివరాలను ప్రముఖ ఆర్థో స్పెషలిస్ట్ ఎం.జి నాయుడు, ఆర్థో స్పెయిన్ అండ్ స్కోలియోసిస్ సర్జన్ డాక్టర్ కె వి ఆర్ కిషోర్, జాయింట్ రిజర్వేషన్ అండ్ రి జనరేటివ్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ వంశీకృష్ణ వెల్లడించారు. కృష్ణాజిల్లా నూజివీడు ప్రాంతానికి చెందిన కుమారి అనే 50 ఏళ్ల మహిళ నరాల బలహీనత కారణంగా నరాలన్నీ చచ్చు పడిపోవడంతో పాటు ఒకవైపుకు ఆమె శరీరం వంగిపోయిందని తెలిపారు. తమను సంప్రదించిన వెంటనే అన్ని రకాల వైద్య పరీక్షలు చేసిన పిదప పార్శ్వగుణి సమస్య దివాకిలిందనిది గుర్తించి వెంటనే సర్జరీ చేయాలని ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశామన్నారు.పార్శ్వగుణి సర్జరీ కేవలం ముంబై ఢిల్లీ బెంగళూరు చెన్నై ప్రాంతాల్లో మాత్రమే చేస్తారని లక్షల్లో ఖర్చుతో కూడుకున్న సర్జరీ అని వివరించారు. అతి తక్కువ ఖర్చుతో తమ హాస్పిటల్ కు చెందిన నలుగురు వైద్య బృందంతో సుమారు 6 గంటల పాటు ఆమెకు శస్త్ర చికిత్స చేయడం జరిగిందన్నారు. చికిత్స జరిగిన మూడు రోజుల తర్వాత ఆమె పూర్తిగా కోల్పోవడంతో పాటు నడవగలుగుతుందని వివరించారు. అత్యాధునిక వైద్య సహాయంతో ఆ మహిళకు ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. విలేకరుల సమావేశంలో ఆర్థో స్పెయిన్ అండ్ స్కోలియోసిస్ సర్జన్ డాక్టర్ కె వి ఆర్ కిషోర్, జాయింట్ దిరిజర్వేషన్‌ది అండ్ రి జనరేటివ్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు...

శ్రీరామ్ పాఠశాల విద్యార్థికి నంది అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న నంది నాటక ఉత్సవంలో తమ విద్యార్థి నంది అవార్డును అందుకోవడం ఆనందదాయకమని శ్రీరామ్ పాఠశాల హెడ్మాస్టర్, కరస్పాండెంట్ బోని సురేష్ కుమార్ అన్నారు.ఎన్నో లక్షల మంది కలగనే నంది అవార్డును బాలల నాటిక విభాగంలో తమ విద్యార్థులు నటించిన మంచి గుణపాఠం నాటిక దక్కించుకుందనీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణ మురళి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థులు నాటకానికి సంబంధించి ముఖ్యమంత్రి సంతకం చేసినటువంటి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ నంది నాటకోత్సవం బహుమతి ప్రదానోత్సవంలో, ఎన్నో లక్షల మంది కలగనే నంది అవార్డును బాలల నాటిక విభాగంలో మంచి గుణపాఠం నాటిక దక్కించుకుంది. విజయవాడ శ్రీరామ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన ఉత్తమ బాల కళాకారుడు ఎల్. హేమంత్ కుమార్ నంది అవార్డును కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భం గా శ్రీరామ్ హైస్కూల్ కి 25వేల రూపాయల నగదు జ్ఞాపికను ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ కి పోసాని కృష్ణ మురళీ అందజేశారు. ఈ వివరాలను ఆ పాఠశాల హెడ్మాస్టర్ కరస్పాండెంట్ బోని సురేష్ కుమార్ తెలియజేశారు. ఆ విద్యార్థికి 12500 నగదు బహుమతి ని పోసాని కృష్ణ మురళి చేతుల మీదుగా ఇవ్వడం జరిగిందనీ బోని సురేష్ తెలిపారు . . నాటిక లో పాల్గొన్న 26 మంది విద్యార్థులను, నాటిక రచన చేసిన డాక్టర్ పివియన్ కృష్ణ , దర్శకత్వం చేసిన పి. సాయి శంకర్ , సహాయ సహకారాలు అందించిన జగదీశ్వరీ మిస్ మరియు డి. సుబ్రహ్మణ్య శ్రీనివాస్ , తల్లితండ్రులను బోని సురేష్ కుమార్ అభినందించారు.

ఆడుదాం ఆంధ్రాలో విద్యార్థులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : గ్రామీణ ప్రాంతాల్లో ఆణిముత్యాలను జాతీయ స్థాయి పోటీలకు అందించడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టగా గత 5 రోజుల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా పలు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. శనివారం మండల పరిధిలోని వేకనూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో క్రీడా పోటీలలో విద్యార్థులు కో-కో పోటీలలో పాల్గొన్నారు.

రేపు గోదాదేవికి సారె సమర్పణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : గీతామందిరంలో వేంచేసి ఉన్న గోదాదేవి అమ్మవారికి సోమవారం సారె సమర్పించనున్నట్లు మందిర కమిటీ చైర్మన్ యర్రంశెట్టి శ్రీహరి బాబు శనివారం తెలిపారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 16 వ రోజు అయిన సోమవారం భక్త బృందం ఆధ్వర్యంలో గోదాదేవి అమ్మవారికి ఉదయం 10 గంటలకు సారె సమర్పణ జరుగుతుందని కావున భక్త కోటి ప్రజలు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలన్నారు.

ఘనంగా లక్ష్మీ గణపతి హోమం

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో సంకటహర చతుర్దశి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య జరిగిన హోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులతో కలిసి దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కల్యానార్థం మరియు మానవాళి హితం కోరుతూ లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నామని వేదపండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ భక్తులు పాల్గొన్నారు.

సాంప్రదాయాలే దేశ సమగ్రతకు రక్ష

హైపవర్ కమిటీ చైర్మన్ జస్టిస్ జి రాంప్రసాద్

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): భారతదేశ సమగ్రతను కాపాడేది సాంప్రదాయాలేనని హై పవర్ కమిటీ చైర్మన్ జస్టిస్ జి రాంప్రసాద్ అన్నారు. కె ఎల్ రావు నగర్ రాకేష్ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో క్యాలెండర్ ఆవిష్కరణ, గవర్నర్ సమక్షంలో సాంప్రదాయ నృత్యాలు చేసిన 56 మంది విద్యార్థులకు పత్రాల పంపిణీ చేశారు.స్కూల్ అధినేత ఎస్ వి రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాంప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల సంస్కృతులు, సాంప్రదాయాలు అర్థం చేసుకుని ఆయా రాష్ట్రాల సాంప్రదాయ త్యాలు చేయటం అభినందనీయం అన్నారు.ఇలాంటివి దేశ సమగ్రతను కాపాడతాయని తెలిపారు. ప్రముఖ లాయర్ పిల్లా రవి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఉన్నత విద్యనందిస్తున్న స్కూలును రాకేష్ శర్మ అభినందనలు తెలిపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం కే రమేష్, రాజగిరి సోమేశ్వరరావు, బాయిన శేఖర్ బాబు, విద్యార్థుల తల్లిదండ్రులు, సాధిక, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఓబీపీఎస్ సేవలకు తాత్కాలిక అంతరాయం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఓబీపీఎస్ సేవలకు తాత్కాలిక అంతరాయం కలుగుతోందని కమిషనర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ (సీడీఎంఏ) పీ.కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ బిల్డింగ్ అనుమతులు పొందే సిస్టం మెరుగుపరిచే క్రమంలో డిసెంబర్ 30వతేదీ నుంచి 31వతేదీ వరకు సర్వర్ మెయింటెన్స్ కారణంగా ఓబీపీఎస్ సేవలు తాత్కాలికంగా అంతరాయం కలుగుతోందన్నారు. జనవరి 1వతేదీ నుంచి ఓబీపీఎస్ సేవలు ప్రజలకు తిరగి అందుబాటులోకి వస్తుందని తెలియజేశారు. ఓబీపీఎస్ అప్లికేషన్ జనవరి 1వతేదీ నుంచి పొందాలన్నారు. నిర్వహణ తరువాత ఏమైనా లోపాలు ఉంటే తమ అధికారులు వాటిని తక్షణమే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

సంగీత దర్శకుడు మాధవి పెద్ద సురేష్ కు సన్మానం

విశాలాంధ్ర-నందిగామ: మూడు తరాలుగా నందిగామ రథం బజార్లో దివి కుటుంబ సభ్యులు శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను ముక్కోటి మహా మండపంలో నిర్వహించడం అభినందనీయమని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు నేపథ్య గాయకుడు మాధవి పెద్ది సురేష్ పేర్కొన్నారు, నందిగామ పట్టణం రథం బజారులోని ముక్కోటి మహా మండపంలో 124వ శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ముగింపు సందర్భంగా సంగీత, సాహిత్య, ఆధ్యాత్మిక, సంబంధించిన పలువురిని ఘనంగా సత్కరించారు, ముగింపు సందర్భంగా ముక్కోటి మహా మండపంలో మాధవి పెద్ది సురేష్ బృందం సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది, ముక్కోటి మహోత్సవ కమిటీ సభ్యుడు దివి వెంకటరత్నమాచార్యుల కుటుంబ సభ్యులు మూడు తరాలుగా ముక్కోటి మండలంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ లేని జరగని విధంగాఅన్ని రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులను సముచితంగా గౌరవించడం , మహనీయుల సత్కరించడం అభినందనీయమని, సన్మాన గ్రహీతలు మాధవి పెద్ది సురేష్ భారత ప్రభుత్వ పద్మశ్రీ అవార్డు గ్రహీత హరికథా చక్రవర్తి కళాగాన కళాకోవిదుడు బ్రహ్మశ్రీ కోటా సచ్చిదానంద శాస్త్రి భాగవతార్ తెలిపారు, 16 సంవత్సరాల ప్రారంభం నుండి అన్ని భాషల్లో సంగీత దర్శకులు వద్ద తన గాత్రాన్ని ఆలపించిన సురేష్ ను, 77 సంవత్సరాలుగా దేశ విదేశాల్లో 25 వేలకు పైగా ఎంతో మంది మహనీయుల ప్రశంసలు పొందిన శ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి భాగవత హరి కథ గానం చేయడం, శ్రీ భారతీ తీర్థ పురస్కార గ్రహీత, ఆధ్యాత్మిక ప్రవచన కర్త పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మలైన ఈ మహనీయులు మన రాష్ట్ర లో గుంటూరు జిల్లాకు చెందిన వారు కావటం మహదానందంగా ఉన్నదని సభకు ముఖ్యఅతిథిగా హాజరైన నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు పేర్కొన్నారు. మారుతున్న ఆధునిక ప్రపంచంలో సంస్కృతి సాంప్రదాయాలు ధార్మిక కార్యక్రమాలను శక్తికి మించి నిర్వహిస్తున్న దివి వెంకటరత్నమాచార్యులు కుటుంబ సభ్యులను పలువురు ప్రశంసించారు.ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు, నందిగామ నియోజకవర్గంలో మూడు తరాలుగా తమకు అన్నదండలుగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్న ప్రజలకు ముక్కోటి మహోత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మహిళా సాధికారత కోసం పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : మహిళా సాధికారత కోసం పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ తరపున కోట్లాది రూపాయలు రుణాలు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు సొసైటీ చైర్మన్ అలమండ ఎల్లారావు పేర్కొన్నారు... శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ 10 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమం ఉద్దేశించి సొసైటీ చైర్మన్ ఎల్లారావు మాట్లాడుతూ....విజయవాడ సీతారాంపురం లో 2013లో చుక్కపల్లి అరుణ్ కుమార్ సహకారంతో ఈ సంస్థ ఆవిర్భావం జరిగిందన్నారు. 60 లక్షల పెట్టుబడితో మూడు ఉద్యోగులతో ప్రారంభమై 10 సంవత్సరాల ప్రయాణంలో 128 కోట్ల డిపాజిట్లు 221 ఉద్యోగస్తులతో ఈ స్థాయికి ఎదిగిందన్నారు. 20 బ్రాంచీలతో ఎనిమిది జిల్లాలలో విస్తరించి 63,000 మందికి పైగా సభ్యులకు ఆర్థిక బాధ్యత సేవలు అందిస్తున్న ఘన చరిత్రను ఈ సంస్థ సృష్టించిందన్నారు. డిపాజిట్ సేకరించి రుణాలను ఇవ్వడం సంస్థ కార్యకలాపాలు చేరువ చేసి వ్యాపారులకు, మహిళలకు ఆర్థిక స్థాయి పెంపొందించడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు.సీనియర్ సిటిజన్స్ కి 11.5% అత్యధిక వడ్డీ ఇవ్వడం ద్వారా ఆర్థిక. అవసరార్థం సహాయపడటం ఈ సంస్థ ప్రత్యేకత అని, 225కోట్ల రూపాయల టర్నవర్ తో ఈ సంస్థ ముందుకు సాగుతుందన్నారు.ముఖ్యంగా తమ సొసైటీ మహిళా సంక్షేమానికి ఎంతగానో పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు తమ సొసైటీ తరపున తక్కువ వడ్డీకి రుణాలు అందజేశామని తెలియజేశారు. పీపుల్స్ గోల్డెన్ బాండ్ మహిళలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలను ప్రజలకు రుణాల రూపంలో అందజేశామని త్వరలో మరిన్ని శాఖలు ఏర్పాటు చేసి ప్రజలకు రుణాలు అందించడమే తమ లక్ష్యమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మాజీ డైరెక్టర్ జీవీ సాంబశివరావు, పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ చుక్కపల్లి. అరుణ్ కుమార్, కోశాధికారి జ్యోత్స్న,సభ్యులు, ఖాతాదారులు పాల్గొన్నారు

అయోధ్య అంక్షితలతో పట్టణంలో శోభాయాత్ర

విశాలాంధ్ర-గుడివాడ : శ్రీ అయోధ్య రామ మందిరం తీర్థక్షేత్ర ఆధ్వర్యంలో అయోధ్యలో జరగబోయే ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి అనుగుణంగా 2024 జనవరి 1 నుండి 15 వరకు శ్రీరాముని అక్షింతల అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో శోభాయాత్రను నిర్వహించారు. స్థానిక కాకర్ల వీధిలోని గీత భవన్‌లో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలతో అక్షింతల కలశపూజను నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పురవీధులలో శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా అభియాన్ సభ్యులు బొంగు శ్రీదేవి, సహ సభ్యులు జొన్నలగడ్డ కుమారిలు మాట్లాడుతూ కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు జరిగే గడప గడపకు ఈ మహత్‌ఘట్టం ద్వార గుడివాడ పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు శ్రీ రామ సేవకులు ద్వారా అక్షింతలు, రాముని పటం, మందిర నిర్మాణ చిత్రపటం, కరపత్రము అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెదపాటి రవికుమార్, గుంటూరు మల్లికార్జున, టంగుటూరి శ్రీనివాస్, బిజెపి నాయకులు కురాళ్ల శ్యాంసుందర్, మూడెడ్ల శ్రీధర్, ఎర్రపోతు అర్జున్, సురే గాంధీ, కొత్త కిరణ్, పల్లి మురళి, ఇమ్మిడిశెట్టి రాజేష్, రామ భక్తులు పాల్గొన్నారు.

వికసిత భారత్‌లో పోలే శాంతి పాత్ర కీలకం.

విశాలాంధ్ర-గంపలగూడెం : వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా గంపలగూడెం మండలం దుందిరాలపాడు గ్రామంలో ఇ ఓ పి ఆర్ డి డి. బాబురావు ఆధ్వర్యంలో శనివారం భారతీయ జనతా పార్టీ యన్టీఆర్ జిల్లా కార్యదర్శి పోలే. శాంతి మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం చే ప్రవేశపెట్టిన నానో యూరియా ఎరువుల వాడకం గూర్చి ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్లు, పసల్ బీమా యోజన గురించి ,రోడ్లు,రక్షిత మంచినీటి పథకాలు, ప్రధాన మంత్రి కిసాన్ యోజన గూర్చి వివరించారు , ఈ సందర్భంగా పోలే. శాంతి మహిళలకు ఉచిత ఉజ్వల యోజన గ్యాస్ స్టవ్ లను అధికారుల తో కలసి అందజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ అన్నవరపు. క్రాంతి కుమార్, కనపర్తి .నాగ గోపాలకృష్ణ,మండల అధ్యక్షులు తుమ్మల. మోహనరావు , గ్రామ సర్పంచ్ బంకా. బాబురావు, సొసైటీ అధ్యక్షులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా పైడమ్మ జాతర మహోత్సవాలు

విశాలాంధ్ర-పెడన : ఎంతో ప్రసిద్ధిగాంచిన గ్రామ దేవత పైడమ్మ తల్లి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. 11 రోజులు పాటు జరిగే జాతర మహోత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజుల్లో ఐదవ రోజు ఒకటి కావడంతో భక్తులు బారులు తీరారు.అయితే భారతీయ జనతా పార్టీ బందరు పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రముఖ న్యాయవాది సోడిశెట్టి బాలాజీ కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు దేవాదాయశాఖ అధికారులు బాలాజీ కి ఘన స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదంపంపిణీ చేశారు. కాగా ఈ జాతర మహోత్సవాలు జనవరి 5వ తేదీతో ముగియనున్నాయి.

ఫైనల్స్ కు చేరిన సౌత్ జోన్ టెన్నిస్ టోర్నీ

- ఫైనల్స్ కు చేరిన ఆంధ్ర, ఎస్.ఆర్.ఎమ్. వర్సిటీలు

- నేటికి వాయిదా పడిన ఫైనల్ మ్యాచ్

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విజయవాడ ఆంధ్ర లయోల కళాశాలలోని టెన్నిస్ అకాడమీలో జరుగుతున్న దక్షిణ మండల అంతర విశ్వ విద్యాలయాల టెన్నిస్ పురుషుల టోర్నమెంట్ ఫైనల్స్ కు చేరుకుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఎస్.ఆర్.ఎమ్ విశ్వవిద్యాలయం జట్లు ఫైనల్స్ కు అర్హత సాధించాయి. శనివారంతో సౌత్ జోన్ టెన్నిస్ పురుషుల టోర్నీ ముగియాల్సి ఉన్నప్పటికీ సెమీ ఫైనల్స్ హోరా హోరీగా జరగడంతో ఫైనల్ మ్యాచ్ ను నిర్వాహకులు ఆదివారంకు వాయిదా వేశారు. సౌత్ జోన్ నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఎస్.ఆర్.ఎమ్ విశ్వవిద్యాలయం, భారతీ యార్ విశ్వవిద్యాలయం, కె.ఎల్.డీమ్డ్ విశ్వవిద్యాలయం నాలుగు జట్లు అఖిల భారత అంతర విశ్వవిద్యాలయాల టెన్నిస్ పురుషుల టోర్నమెంట్ కు అర్హత సాధించాయి. టోర్నీ నిర్వహణకు అనుబంధ కళాశాలల సిబ్బంది సహకారం పూర్తిస్థాయిలో అందించారని రిజిస్ట్రార్ బ్రహ్మచారి తెలిపారు. ఆదివారం సాయంత్రం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్, వర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొంటారని కన్వీనర్ డా.జె.వి.నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

నిరుద్యోగ భృతి రూ.3 వేలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో మహిళలను ఆర్థికంగా మెరుగుపరచడం జరుగుతుందని టిడిపి మరియు జనసేన నేతలు ఇంటింటి ప్రచారంలో పేర్కోన్నారు. శనివారం 1 వ వార్డులో కృష్ణాజిల్లా తెలుగుదేశం, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మత్తి వెంకటేశ్వరరావు లు ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ప్రతి నెల నిరుద్యోగ భృతి 3 వేలు, రైతు కుటుంబానికి 20 వేలు, ఆడబిడ్డ నిధి క్రింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 , తల్లికి వందనం పేరుతో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఒకొక్కరికి 15 వేల రూపాయలు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, మహిళలను ఆర్థికంగా మెరుగుపరచడానికి దీపం పథకం క్రింద సంవత్సరానికి 3 గ్యాస్ సిలెండర్‌లు ఉచితంగా అందచేయనున్నట్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు, జిల్లా టిడిపి ఎస్.సి సెల్ నాయకులు ఎం ఆదినారాయణ, మాజీ ఎం.పి.పి బండె కనకదుర్గ, కర్రా సుధాకర్, యాసం లంకమ్మ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, మండలి రాంమోహన్‌రావు, దాసినేని శ్రీను, యలవర్తి చిన్న, యలవర్తి ఆది, విశ్వనాధుని మురళి, బచ్చు శ్రీను, నంబూరి వెంకటేశ్వరరావు, తోట సాయి, తండు గంగాధర్ లతో పాటు పలువురు టిడిపి, జనసేన నేతలు ఇంటింటికి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమ కరపత్రాలను పంపిణీ చేశారు.

తప్పిపోయి భిక్షాటన చేస్తున్న పిల్లలకు ఆర్‌కే నాదరణ

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలో ఎవరికి ఏ సహాయం అవసరమైన వారికి ఆపదబాదువుడిలా అందుకుంటున్న సామాజిక వేత్త డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పట్టణ ప్రముఖులు అన్నారు. శనివారం పట్టణంలో గుర్తుతెలియని ఇద్దరు పిల్లలు ఆకలితో అలమటిస్తూ రోడ్లమీద సంచరించడంతో ఆ పిల్లలకి ఆహారం అందజేసి చైల్డ్ డిపార్ట్మెంట్‌కి అందచేయాలని పోలీసులను కోరిన సామాజిక వేత్త ఆర్‌కె. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ స్థానిక ఎన్టీఆర్ స్టేడియం దగ్గర ఉదయం నాలుగు గంటలకు ఇద్దరు గుర్తుతెలియని పిల్లలు రాజు, వినయ్‌లు సంచరించడంతో వారిని వివరాలు అడిగి తెలుసుకుంటే మనసు ఎంతో భాదకు గురైందన్నారు. గత 10రోజులుగా ఇద్దరు భిక్షాటనతో అకలి నింపుకున్నంట్లు తెలియజేయడం జరిగిందన్నారు. వెంటనే వారికి అహారం అందించి పోలీసులకు అందజేసి చైల్డ్ డిపార్ట్మెంట్‌కి పిల్లల్ని అప్పగించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అర్కే వారియర్స్ షేక్ మీరా షరీఫ్, నూనే అయ్యప్ప, దివిలి సురేష్, మట్ట జగదీష్, చరణ్ తేజ్, గంటా అంజి, తదితరులు పాల్గొన్నారు.

గర్భసంచిలో 5 కిలోల గడ్డ విజయవంతంగా తొలగించిన డాక్టర్ కీర్తి

విశాలాంధ్ర-చల్లపల్లి : మహిళ గర్భసంచిలో పెరిగిన ఐదు కిలోల నీటిగడ్డను చల్లపల్లి కీర్తి హాస్పటల్ వైద్యురాలు డాక్టర్ నల్లపనేని కీర్తి శస్త్రచికిత్స చేసి విజయవంతంగా తొలగించారు. వివరాల ప్రకారం, రేపల్లెకి చెందిన నాలి రత్నకుమారి స్కానింగ్ చేయించుకోవటంతో గర్భసంచిలో గడ్డ ఉన్నట్లు నిర్ధారణ కావటంతో డాక్టర్ కీర్తి వెంటనే శస్త్రచికిత్స చేయించుకోవాలని సూచించారు. డాక్టర్ కేశవకృష్ణ, డాక్టర్ కృష్ణ, డాక్టర్ భవానీప్రసాద్ సహకారంతో మహిళకు శస్త్రచికిత్స చేసి గర్భసంచితోపాటు ఐదు కిలోల గడ్డను విజయవంతంగా బయటకుతీశారు. ప్రస్తుతం రత్నకుమారి ఆరోగ్యంగా ఉండటంతో డిశ్చార్జి చేసినట్లు డాక్టర్ కీర్తి తెలిపారు. ఆధునిక వైద్య పరికరాలతో ఎంతటి కష్టతరమైన శస్త్రచికిత్స అయినా విజయవంతంగా చేయగలమని మరోసారి నిర్ధారణ అయిందని డాక్టర్ కీర్తి అన్నారు.ఫొటోరైటప్: 30సీపీఎల్3: క్యాలండర్ను ఆవిష్కరిస్తున్న ఐవీఎం డైరెక్టర్ సురేష్, ట్రస్ట్ ప్రతినిధులు, అతిథులు

ఐవీఎం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-చల్లపల్లి : పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ - 2024 నూతన సంవత్సరం క్యాలండర్ను శనివారం సంస్థ డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ ఆవిష్కరించారు. విశ్రాంత డీఎస్పీ కె.హరిరాజేంద్రబాబు, ట్రస్ట్ సభ్యులు ఎస్.ఫణి, పి.రాజేష్, జి.ప్రసాద్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

చేనేత పేద కుటుంబానికి మైత్రి ఫౌండేషన్ చేయూత

విశాలాంధ్ర-పెడన : గూడూరు మండలం పరిధిలోని కప్పల దొడ్డి గ్రామానికి చెందిన ఉక్కెం.వీరయ్య(60), భ్రమరాంబ (54)దంపతులు చేనేత వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరివి రెక్కాడితే గాని డొక్కాడని కడుపేద జీవితాలు. చేనేత వృత్తి చేసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉపయోగించుకుంటూ, సాదాసీదా జీవనం గడుపుతున్నారు. ఇంతలో భ్రమరాంబ చక్కెర వ్యాధి న పడి గుండె,కిడ్నీ సంబంధిత వ్యాధులతో దాదాపు రెండు సంవత్సరాలుగా విజయవాడలో ట్రీట్మెంట్ తీసుకుంటూ కాలం గడుపుతున్నారు. ఏ ఆసరా లేని వీరు స్థానిక దాతల సహకారంతో నెలవారి మందులు కొనుక్కుంటూ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. వారి ఆర్థిక పరిస్థితి మరి దుర్భరమై, సామాజిక మాధ్యమాలలో మన మైత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవ కార్యక్రమాలను చూసి వారికి తెలిసిన గ్రామ సర్పంచ్, నాగ రవి ద్వారా మా ఫౌండేషన్ను సంప్రదించి ఏదైనా సాయం చేయమని అడిగినారు. శనివారం మైత్రి ఫౌండేషన్ వారు పదివేల రూపాయలు విలువచేసే రెండు నెలలకు సరిపడా మందులు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి లోకనాథ రావు నాగరవి లు మాట్లాడుతూ బందరు పరిసర ప్రాంతాలలో మైత్రి ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కప్పల దొడ్డి గ్రామస్తులతో పాటు మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు వేణు కుమార్ , మైత్రి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.